క్లుప్తంగా

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నముక, నరాలు, తిమ్మిర్లు, వంటి ఒళ్లు నొప్పులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బిదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. కర్నూలు విశ్వ భారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బు వైద్య నిపుణులు డాక్టర్ హితేష్ రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండి ఎండోస్కోపీ, కోలోనోస్కోపీ, అన్ని జీర్ణకోశ, లివర్, ప్యాంక్రియాస్ క్యాన్సర్‌లకు ఆపరేషన్లు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నదే జగనన్న ఆశయం

పులివెందుల రూరల్ : ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. శుక్రవారం స్థానిక మెప్మా కార్యాలయంలో సీసీలు, డ్వాక్రా మహిళలకు వారు సమావేశం నిర్వహించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడిపల్లె వాసులు పాత బట్టల వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్న వారికి స్త్రీనిధి ద్వారా 23 మందికి ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున రూ.46 లక్షల చెక్కులను పొదుపు సంఘాల మహిళలకు వారు పంపిణీ చేశారు. మహిళలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ సురేష్‌రెడ్డి, మెప్మా అధికారి గంగులయ్య, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, డేనియల్‌బాబు, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి సీసీలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని చైర్మన్‌కు వినతి

జమ్మలమడుగు : ఆర్టీసీ సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. శుక్రవారం విజయవాడలోని ఆర్టీసీ చైర్మన్‌ను కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం గొల్లపూడిలోని దేవాదాయశాఖ కమిషనర్‌ను కలిసి మైలవరం మండలంలోని నవాబపేట పంచాయతీ పరిధిలో ఉన్న మూలమ్మ దేవాలయ పునఃనిర్మాణం, కొండాపురం మండలం లావనూరు పరిధిలోని శ్రీకొండదరామాలయం నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలంటూ కమిషనర్ సత్యనారాయణను కలిసి వినతిపత్రం సమర్పించారు.

కావాల్సిన ఎరువులు అందిస్తాం

కొండాపురం : ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసే పంటలకు కావాల్సిన ఎరువులను రైతులకు అందజేస్తామని మండల వ్యవసాయశాఖ అధికారి ఎ.వి.రామాంజల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కొండాపురం రైతు భరోసా కేంద్రం–2లో వ్యవసాయ సహాయకులకు ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. పీఎం కిసాన్‌కు సంబంధించి ఈకేవైసీ పూర్తికాని 213 మంది రైతులు ఉన్నారని వారికి ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు పంటలకు సంబంధించి ఎరువులు ఆర్‌బీకేల్లో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లోసాగు చేసిన పంటలను ఈక్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఈఓ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు

ప్రీ ఆడిట్ విధానంపై అవగాహన

పులివెందుల టౌన్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చాంబర్‌లో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వివిధ విభాగాధిపతులకు, క్లర్క్‌లకు ప్రీ ఆడిట్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు కడప అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ హాజరై ప్రీ ఆడిట్ విధానం, ఆవశ్యకత, గురించి అవగాహన కల్పించారు,

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఎర్రగుంట్ల : స్థానిక శ్రీరాములపేటకు చెందిన పి.సుబ్బరావు(46) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్‌ఐ క్రిష్ణమరాజునాయక్ తెలిపారు. ఇటీవల ఆటో బోల్తా పడి గాయపడిన సుబ్బరావును చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు నుంచి కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతుడు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గంజాయి స్వాధీనం

ముద్దనూరు : స్థానిక ఓ దాబా సమీపంలో పోలీసులు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. శుక్రవారం రాత్రి తనిఖీల్లో భాగంగా ఇతర రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు, దీని వెనుక ఉన్న వారిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఎంత మొత్తం గంజాయి స్వాధీనం చేసుకున్నదీ పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే జగనన్న లక్ష్యం

ప్రజా దర్బార్‌లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల / రూరల్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కనంపల్లె గ్రామంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించారు. గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలో తాగునీటి పైపుల పనులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి జగనన్న కాలనీలో తాగునీటి పైపులైన్ పనులు త్వరితగతిన ఏర్పాటు చేయాలని, అలాగే మౌలిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రతి ఇంటికి నీటి కొళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా చేయాలన్నారు. గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మండల పరిధిలోని కనంపల్లె, మోట్నూతలపల్లె గ్రామాల్లో యురేనియం ప్రాజెక్టు ఫేజ్–2 కింద భూములు పోయే అవకాశం ఉందని.. మా భూములకు పట్టాలు ఇప్పించాలని గ్రామ రైతులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన తహసీల్దార్‌తో మాట్లాడి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం ఆయన ప్రజల సమస్యలు విని వినతులు స్వీకరించారు. కనంపల్లె గ్రామానికి చెందిన యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎంపీ దృష్టికి తీసుకరాగా.. యూసీఐఎల్, ఎస్ఎంఎస్ కంపెనీ, న్యూటిక బయోసైన్సెస్ కంపెనీల సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారిని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బలరామిరెడ్డి, పుష్పనాథరెడ్డి, ఓబుళరెడ్డి, కనంపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలకు విద్యార్థుల ఎంపిక



ట్రిపుల్ ఐటీకి ఎంపికైన ఉషాకిరణ్ పాఠశాల విద్యార్థులు



ట్రిపుల్ ఐటీకి ఎంపికైన శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు

పులివెందుల టౌన్ : పులివెందుల ప్రభుత్వ ఉన్నత (మెయిన్) పాఠశాలలో పదవ తరగతికి చెందిన కౌశిక్, జ్ఞాపిక గౌరిలు ట్రిపుల్‌ఐటీకి ఎంపికైనట్లు ఆ పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

వేంపల్లె : గురువారం విడుదలైన ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో వేంపల్లెలోని ఉషాకిరణ్, శ్రీచైతన్య ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు. ఉషాకిరణ్ విద్యార్థులు జి.శ్రీలక్ష్మి ఒంగోలు ట్రిపుల్ ఐటీకి, బి.విశ్వతేజ, కె.యశస్విని, ఎ.పల్లవిలు ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. అలాగే శ్రీచైతన్య పాఠశాల నుంచి ఎం.సమత, సి.హాసిని, పి.మౌల్యశ్రీ, పి.కిశోర్, పి.జి.యశ్వంత్‌లు ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. పాఠశాలల కరస్పాండెంట్లు బీఎస్ రమణారెడ్డి, బి.చక్రపాణిరెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

సింహాద్రిపురం : మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదివిన 11 మంది విద్యార్థులకు ట్రిపుల్‌ఐటీలో సీట్లు లభించినట్లు ఎంఈఓలు నారాయణరెడ్డి, శారదలు తెలిపారు. హిమకుంట్ల ఉన్నత పాఠశాల నుంచి చిరు నాయక్, వహిత, మహిత, గాయత్రి, ప్రవల్లిక, గురిజాల పాఠశాల నుంచి చరిత, బోరెడ్డి షమీరాలు, కేజీబీవీ పాఠశాల నుంచి చంద్రమహేశ్వరి, కావ్య, ఈశ్వరిలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

వేంపల్లె : స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవీమాత ఆశీస్సులతో శుక్రవారం అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీవాసవీ కల్యాణ మండప నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. గౌరవాధ్యక్షుడు పి.రాఘవేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు రాయవరం సురేంద్ర ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఆయా కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిశాలలో వాసవీ మాత ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు.

సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తాం



మహిళలకు స్త్రీనిధి రుణాల చెక్కులను అందిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధి వార్డులలోని సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రశాంతినగర్ వార్డు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పులివెందుల పురపాలక సంఘాన్ని మోడల్ టౌన్‌గా ప్రకటించి పులివెందుల అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సభా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీకి అవార్డు వచ్చేలా ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం స్త్రీనిధి ద్వారా ప్రత్యేక జీవనోపాధుల రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు 634 పలురకాల సర్టిఫికెట్లను ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ కమలమ్మ, మెప్మా పీడీ సురేష్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, గృహ సారథుల ఇన్‌చార్జి చంద్రమౌళి, జగనన్న మండల కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోకి వచ్చిన కొత్త టెక్నాలజీ



ఐపీఎఫ్ నూతన టెక్నాలజీ గురించి విద్యార్థులకు వివరిస్తున్న జిల్లా సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు పాఠశాలలకు కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చారు. విద్యార్థులకు తరగతి గదిలో ఇంప్యాక్ట్ ప్లాట్ ప్యానెల్ ఐపీఎఫ్ ఉపయోగించుకుని తరగతి గదిలో అప్పటికప్పుడు నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోటలో మొదలైన చంద్రయాన్ లాంచింగ్ ప్రయోగాన్ని విద్యార్థులకు చూపించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ నల్లపురెడ్డిపల్లె ఉన్నత పాఠశాలలో కొత్త టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు జ్ఞానాన్ని చాలా సులభంగా అందుబాటులోకి తెచ్చే విధంగా టెక్నాలజీ ఉపయోగపడుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విధమైన టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఐపీఎఫ్‌లను డిజిటల్ బోర్డుగానూ, మానిటర్‌గానూ, టచ్ స్క్రీన్‌గానూ ఉపయోగించవచ్చునన్నారు. ఐపీఎఫ్ అనేది రాబోయే రోజులలో ఎన్నో బోధనోపకరణాలకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

సింహాద్రిపురం : మండలంలోని కోవరంగుంటపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోమడ, దిద్దేకుంట్లలో డెంగీ నివారణ మాసోత్సవం, ఫ్రై డే–డ్రైడే సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్ధయ్య ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ ఖలీల్ బాష, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్

పెద్దముడియం : స్థానిక గంగమ్మ దేవాలయం సమీపంలోని కంపచెట్లలో జూదమాడుతున్న ఎనిమిది మందిపై దాడి చేసి పట్టుకుని వారి వద్ద నుంచి రూ. 8400 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామక్రిష్ణ తెలిపారు.



సేవే పరమావధిగా



పారిశుధ్య కార్మికులు కరోనా బారిన పడటంతో రిక్షా తొక్కుతూ చెత్తను సేకరించిన వలంటీర్ ఆంజనేయరెడ్డి

వల్లూరులో గ్రామ వలంటీర్‌గా లేబాక గండి ఆంజనేయరెడ్డి పనిచేస్తున్నాడు. ఇతడు సేవే పరమావధిగా విధులను నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందుతున్నాడు. మంచానికే పరిమితమైన సుమారు 20 సంవత్సరాల వయసు గల పఠాన్‌ఆరిఫ్‌ఖాన్‌ను స్వయంగా బుజంపై వేసు కుని సచివాలయానికి మోసుకెళ్లి ఆధార్ అప్‌డేట్ చేయించడమే కాక పెన్షన్ మంజూరుకు తోడ్పాటునందించాడు. కరోనా కష్ట సమయంలో పారిశుద్య కార్మికులు అనారోగ్యం బారిన పడి విధులకు రాలేక పోవడంతో పారిశుద్య రిక్షాను స్వయంగా తొక్కుతూ చెత్తను సేకరించాడు. తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో నోటి క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న వల్లూరుకు చెందిన సాపిరాల్ల పెద్ద మునెయ్యకు, కడపలోని రిమ్స్‌లో చికిత్స పొందుతున్న వెంకటసుబ్బారెడ్డికి అక్కడికి వెళ్లి పెన్షన్ అందించాడు. –వల్లూరు

వలంటీర్ అంజి సేవలు ఎనలేనివి



మా కుమారుడు పఠాన్ ఆరిఫ్‌ఖాన్‌ను సచివాయం వరకు వలంటీర్ ఆంజనేయరెడ్డి స్వయంగా మోసుకెళ్లి పెన్షన్ మంజూరుకు కృషి చేశాడు. కరోనా సమయంలో రిక్షాను స్వయంగా తొక్కుతూ చెత్తను సేకరించాడు. ప్రతి ఒక్కరికీ సహకరిస్తూ మంచి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అంజి సేవలు ఎనలేనివి.

– జీనత్ , పఠాన్ ఆరిఫ్‌ఖాన్ తల్లి, వల్లూరు

కరోనా సమయంలో... సేవలందించాడు



వెల్లటూరులో కరోనా సోకిన వ్యక్తిని హోం క్వారంటైన్‌కు తరలిస్తున్న వలంటీర్ చంద్రబాబు(ఫైల్ ఫోటో)

కరోనా సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే భయపడేవారు. అలాంటి సమయంలో పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన వలంటీర్ చంద్రబాబు గ్రామంలో కరోనా కేసులు ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కరోనా పాజిటివ్ వచ్చిన వ్యక్తుల వద్దకు వెళ్లి వారికి మాస్కులు, శానిటైజరు అందిచడంతో పాటు కరోనా సోకిన వ్యక్తిని అంబులెన్స్‌లో హోం క్వారంటైన్‌కు తరలించేలా చేశాడు. వలంటీర్ కుటుంబ సభ్యులు కరోనా సమయంలో బయటకు వెళ్లవద్ద అని వారించిన ప్రభుత్వం నాకు బాధ్యత అప్పగించిందనేవాడు. –పెండ్లిమర్రి

అండగా నిలిచాడు..



కరోనా కష్టంలో ఇంటి నుంచి బయటకు వచ్చి పక్క ఇంటి వారు ఎలా ఉన్నారని పలకకరించేవారు లేని సమయంలో మా గ్రామ వలంటీర్ చంద్రబాబు మాఇంటికి వచ్చి కరోనా వచ్చిందని భయపడవద్దు జాగ్రత్తలు పాటించండని చేప్పేవాడు. అలాగే మాస్కులు, శానిటైజర్ అందించాడు.

– నల్లబల్లె నాగులమ్మ, వెల్లటూరు గ్రామం

అసుపత్రికి వెళ్లి పింఛన్ అందించి...



రిమ్స్‌లో పుల్లమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ మల్లేశ్వర్‌రెడ్డి

ఈఫొటోలో ఉన్న వ్యక్తి మల్లేశ్వర్‌రెడ్డి పెండ్లిమర్రి మండలం పాతసంగటిపల్లెలో వలంటీర్‌గా పని చేస్తున్నాడు. గ్రామానికి చెందిన వృద్ధురాలు పుల్లమ్మ అనారోగ్యానికి గురై కడప రిమ్స్‌లో చికిత్స పోందుతోంది. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ మల్లేశ్వర్‌రెడ్డి సోంత ఖర్చులతో అసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేశాడు. ప్రజలకు సేవ చేయడం నాబాధ్యత అన్నాడు.

వలంటీర్ సేవలు భేష్...



మా వలంటీర్ మల్లేశ్వర్‌రెడ్డి ఆయన పరిధిలోని ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని గ్రామ సచివాలయంలో ఉన్న సిబ్బందికి వివరించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాడు. పుల్లమ్మ అను వృద్ధురాలు అనారోగ్యానికి గురై అసుపత్రిలో చికిత్స పొందుతుండేది. అక్కడికి వెళ్లి పింఛన్ అందజేసి వచ్చాడు. ఆమెకు ఎవ్వరూ లేరు. నేను ఆమెకు సహాయకుడిగా ఉండేవాడిని.

–భానుప్రకాష్‌రెడ్డి, పాతసంగటిపల్లె గ్రామం.

సురక్షతోనే మరిన్ని సమస్యలు పరిష్కారం

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



కమలాపురంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మదిలో నుంచి పుట్టుకొచ్చిన జగనన్న సురక్ష.. అనే కార్యక్రమం పేద ప్రజలకు రక్ష.. అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుడిపాడు, కమలాపురం 4వ వార్డు సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష క్యాంప్‌లో లబ్ధిదారులకు ఆయన 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేసి మాట్లాడారు. ఇప్పుడు రాష్ట్ర బడ్జెట్ ఎంత ఉందో, చంద్రబాబు హయాంలో కూడా అంతే ఉండేదన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నాలుగేళ్లలో ప్రజలకు రూ. 3.65 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగనన్నకు ఓటేయాలని ఆయన కోరారు. ఏపీపీఎస్సీ బోర్డు మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మార్పూరి మేరి మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందన్నారు. ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, చెన్న కేశవరెడ్డి, వెంకట లక్షుమ్మ, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, మహ్మద్ సాదిక్, నిఖిల్‌రెడ్డి, కొండారెడ్డి, దేవదానం, దస్తగిరి, జెట్టి నగేష్, ఏడీఏ నరసింహారెడ్డి, ఎంపీడీఓ చలపతి, తహసీల్దార్ సరస్వతి, కమీషనర్ రాజశేఖర్, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మండలంలోని మొయిళ్లకాల్వ, మాచునూరు గ్రామాల్లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. అర్హత ఉండి పథకం రాకుండా ఉంటే ఇప్పుడు జగనన్న సురక్ష ద్వారా ఇంటి వద్దకు వచ్చిన అధికారులను అడగవచ్చన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, ఎంపీపీ వరలక్ష్మి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్‌లు బాబాబీ, లావణ్య, ఎంపీటీసీలు సునిత, నాగమల్లారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణారెడ్డి, హుస్సేన్, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని ఇప్పెంట సచివాలయంలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రజలకు వార్డు, సచివాలయాల ద్వారా మెరుగైన సేవలను అదిస్తున్న ఎకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు, విద్యార్థులకు 11 రకాల సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యాక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఈడిగ కార్పొరేషనర్ డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ నారే నాగరాజు, యూత్ అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్‌రెడ్డి, మల్లిఖార్జున యాదవ్, సుబ్బరాయుడు, వర్దిరెడ్డి సురేంద్రారెడ్డి, పల్లా పెంచల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బీసీ సెల్ నాయకుడు వేణుగోపాల్, ఎస్సీసెల్ నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని పైడికాలువ గ్రామ సచివాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు చెప్పుకో దగ్గ ఒక్క పథకాన్ని ప్రజలకు అందించక పోవడంతోనే ప్రజలు ఆయనను తిరస్కరించారన్నారు. అనంతరం ప్రజలకు ఉచితంగా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, ఏపీఐఐసీ మెంబర్ రజనీకాంత్‌రెడ్డి, సర్పంచ్ చెన్నమ్మ, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఓబీ సుబ్బారెడ్డి, కూలూరు ప్రతాప్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఎంపీడీవో జుబేద, తహసీల్దార్ శంకర్‌రావు, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, ఏవో సాయిజ్యోతి, ఎంఈవో లిల్లెమ్మ, ఏపీవో పార్ధసారధి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని యు.వెంకటాపురం, ఎస్.పాలగిరి సచివాలయాల పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం ధృవీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ రమేష్, సర్పంచులు వెంకటసుబ్బయ్య, గంగయ్య యాదవ్, నాయకులు నాగమునిరెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి, ఓబులేసు, నాగభూషణం, చెంద్రాయుడు, మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల రూరల్ : మండలంలోని నల్లపురెడ్డిపల్లెలో ఎంపీడీఓ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామానికి మంజూరైన 545 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, రామమల్లేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక సచివాలయం–1లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డిలు, అలాగే సచివాలయం–7వ పరిధిలో ఎంపీటీసీ భారతి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. జగనన్న సురక్ష పేద ప్రజలకు సంజీవని లాంటిదని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను వారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ సల్మా, వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ రవిశంకర్‌గౌడ్, పంచాయతీ ఈఓ సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి నిస్సార్‌బాషా, వార్డు మెంబర్లు బికారి, ముత్యాల ఆంజనేయులు, బాబయ్య, వెంకటేష్, బండల షుకూర్, తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : మండలంలోని వేల్పుల గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని.. దీని ద్వారా తమ సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, సర్పంచ్ నిర్మల, ఎంపీటీసీ బాబ్‌జాన్, తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని 13,14 వార్డులలో ఉన్న సచివాలయంలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి లబ్ధిదారులకు వివిధ రకాల ధృవీకరణ పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లక్ష్మీపుల్లమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకులబాబా, సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ బడిగించల జనర్ధాన్, డీటీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..



జమ్మలమడుగు : సర్టిఫికెట్‌లను అందజేస్తున్న చేస్తున్న మున్సిపల్ కమిషనర్

తొండూరు : మండలంలోని బూచుపల్లె గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ సనన్న పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఇప్పటికే 98శాతం సంక్షేమ పథకాలు అందాయన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోడివారిపల్లె సర్పంచ్ గురుమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాల నరసింహారెడ్డి, లక్షుమయ్య, తహసీల్దార్ బాలనరసింహులు, ఎంపీడీఓ విష్ణు ప్రసాద్, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని మహాత్మనగర్ కాలనీలో ఉన్న 7వ వార్డు సచివాయల పరిధిలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యలను నిర్భయంగా చెప్పుకోవచ్చన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లనుఅందజేశారు. 14, 15 వార్డుల కౌన్సిలర్లు జంషీద్, హేమలత, ఎర్రగుంట్ల మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్, పార్టీ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, షాహిద్, రాజారెడ్డి, ట్రాన్సుపోర్టు శేషు, చిట్టబాబులు, కమిషనర్ పి.జగన్నాథ్, ఆర్‌ఓ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని కోవరంగుంటపల్లె గ్రామ సచివాలయంలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. వివిధ రకాల సర్టిఫికెట్లను ప్రజలకు పంపిణీ చేశారు. జేసీఎస్ మండల కన్వీనర్లు భాస్కర్‌రెడ్డి, నీలవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ కృష్ణమూర్తి, డీటీ వెంకటరెడ్డి పాల్గొన్నారు. అలాగే సచివాల యాలలో జగనన్న సురక్ష సర్వేని మార్కెట్ యార్డు చైర్మన్ వి.రామ్మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ ముల్లా జాఫర్, సర్పంచ్ రామ్మోహన్‌లు తనిఖీలు చేశారు. మండల కో ఆప్షన్ మెంబర్ నజీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.